మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

తడిసిన ధాన్యాన్ని వెంటనే..
కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలి
బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

గద్వాల ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : గద్వాల మండలంలోని లత్తిపురం గ్రామం, బీరెల్లి గ్రామంలో వరి రైతుల సమస్యలు, రైతుల వడ్లు కొనుగోలు కేంద్రాన్ని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి రైతుల ధాన్యాన్ని ఎలా ఉంటే అలా కొంటామని, తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని చెప్పిన కెసిఆర్ ఇంతవరకు కల్లాల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదన్నారు. ఎక్కడో ఒకచోట కొంత పండని చోట చూపించి అన్ని పంటలు అలాగే ఉన్నాయని తరుగు తీసి రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నా రన్నారు. క్వింటాలుకు ఆరు కిలోల తరుగు తీయడం దారుణమని అన్నారు. ఒక కిలో తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డికె అరుణ డిమాండ్ చేశారు. దేశంలోనే పంట భీమాలేని రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజన ప్రవేశపెట్టింది. కాని కెసిఆర్ తెలంగాణలో ఫసల్ భీమా యోజన అమలు చేసి ఉంటే ఈ రోజు ఆ పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం వచ్చేదన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చే రైతుబంధు కన్నా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి ఎక్కువ ఉందన్నారు. తెలంగాణ రైతులకు సబ్సిడి ఇచ్చే పరిస్థితి లేదని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడిలతోనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. పంట నష్టపోయిన వారికి పదివేల రూపాయలు ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని అన్నారు. ఇచ్చిన పదివేల రూపాయలు రైతుల రుణమాఫీ చేయక రైతుల వడ్డీలకే సరిపోతున్నాయన్నారు. కెసిఆర్ దేశాన్నే రైతు ప్రభుత్వం ఏర్పాటు చేస్తా అంటున్నాడు. ముందు ఇక్కడ ఉన్న రైతులకే దిక్కులేదు. ముందు ఇక్కడున్న రైతుల కన్నీళ్లు తుడవండని ఎద్దేవా చేశారు.

వరిధాన్యాన్ని పరిశీలిస్తున్న డికె అరుణ

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు గది నిర్మాణ పనులను కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. రైతులు సెంటర్‌ను తనిఖీ చేసి రైతులు తాలు లేకుండా సెంటర్‌కు వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. రైతుల దగ్గర కొనుగోలు చేసిన వెంటనే వారి దగ్గర వివరాలను సేకరించి ఓపిఎంఎస్‌లో నమోదు చేయాలన్నారు. అప్పుడే వారికి డబ్బులు త్వరగా చెల్లించడానికి అవకాశం ఉంటుందన్నారు. రైస్ మిల్లులను పరిశీలించి వారికి కేటాయించిన టార్గెట్‌ను వెంటనే పూర్తి చేయాలన్నారు. 41 కేజీల కంటే ఎక్కువ తూకం చేపట్టరాదన్నారు. రైస్‌మిల్లుల పరిశీలన కంటే ముందు మండల కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మన ఊరు మనబడిలో భాగంగా పాఠశాలలో పనులను ప్రారంభించి పాఠశాల పున: ప్రారంభం వరకు పనులను పూర్తి చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు శివప్రసాద్, హాథిరామ్, శ్రీనివాస్, విజయభాస్కర్, ఎంపిడిఓలు ఉన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

మోబిన్‌కు పునర్జనమ్మ..!
తోబుట్టువులు వదిలేసినా ప్రాణం పోసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : ఈ ఏడాది ఫిబ్రవరి 4వ తేదీ తెల్లవారుజామున బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం వల్ల న్యూప్రేమ్‌నగర్‌కు చెందిన మోబిన్ అనే యువకుడు తీనరవంగా గాయపడ్డాడు. చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ జూనియర్ ఆసుపత్రికి తరలించారు. మోబిన్ పరిస్థితి విషమంగా ఉండడంతో బంధువులు చనిపోయాడని భావించి అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. మోబిన్ ఇంకా ప్రాణాలతోనే ఉన్నాడనే సమాచారం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ కిశోర్ వెంటనే ఇద్దరు యువకులను వెంటబెట్టి అంబులెన్స్‌లో హైదరాబాద్ పంపించి మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన మంత్రి యువకుడిని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులతో మాట్లాడి ప్రాణాలు కాపాడాలని కోరారు. చికిత్స కోసం అవసరమైన రూ.2.50లక్షలు ఎల్‌ఓసి అందించడమే కాకుండా ఖర్చులకు కూడా ఆర్థిక సాయం అందించారు. 20 రోజుల చికిత్స అనంతరం యువకుడు మోబిన్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. తర్వాత ఇంటికి తిరిగివచ్చి ఇంటి వద్దే విశ్రాంతి తీసుకున్నాడు. శుక్రవారం మంత్రి స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి భూమిపూజకు వస్తున్నారని తెలిసి కౌన్సిలర్ కిశోర్ వెంట వచ్చాడు. మంత్రిని కలిసి తన ప్రాణాలను కాపాడినందుకు కృతజ్ఞతలు తెలిపాడు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్న మోబిన్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి భరోసానిచ్చారు. నియోజకవర్గంలో ఎవరైనా కష్టాల్లో ఉన్నా ఆపదలో ఉన్నా నేనున్నానంటూ భరోసానివ్వడమే కాకుండా తన సొంత మనుషుల్లా భావించి వారికి అన్ని విధాలా అండగా ఉంటూప్రాణాలు నిలుపుతూ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రాణ దాతగా నిలుస్తున్నాడని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి గొప్ప మనసున్న మనిషి మా ఎమ్మెల్యే కావడం అదృష్టమని పేర్కొంటున్నారు.

అపస్మారక స్థితిలో మోబిన్ (ఫైల్)

ప్రస్తుతం సంపూర్ణ ఆరోగ్యవంతుడుగా మోబిన్

మెరుగైన చికిత్స అందజేయాలని వైద్యులకు సూచిస్తున్న మంత్రి(ఫైల్)

ఎస్పీని కలిసిన మద్దూరు ఎస్సై శ్రీనయ్య

నారాయణపేట ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : మద్దూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా చార్జ్ తీసుకున్న ఎస్సై పి. శ్రీనయ్య శుక్రవారం జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లును ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి, ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ఎలాంటి సమస్యలు లేకుండా విధులు నిర్వహించాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే అందరికి సమాన న్యాయం అందిస్తూ ప్రజలు తీసుకొచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం, భద్రత, భరోసా కల్పించాలని సూచించారు.

ఎస్పీని కలిసిన మద్దూరు ఎస్సై

కలిసి పనిచేద్దాం..ఊహించని స్థాయికి తీసుకువెళదాం..!
టిజిఓలు, టిఎన్జీఓల ఉద్యోగులకు సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ పిలుపు

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : జిల్లాలో ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేసి మహబూబ్‌నగర్ జిల్లాను ఊహించని స్థాయికి తీసుకువెళదామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో నిర్మించనున్న జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సాధనే ధ్యేయంగా టిజిఓ సంఘం ఏర్పాటు అయిందని సకల జనుల సమ్మెలో తెలంగాణ కొట్లాటలో ప్రముఖ పాత్ర వహించిందని అన్నారు. పిఆర్‌సి తెచ్చుకోవడంలో, అదేవిధంగా 40 వేల మందికి ప్రమోషన్ ఇప్పించడంలో టిజిఓ పాత్ర ఎంతో ఉందన్నారు. రాష్ట్రంలో అతి తక్కువ జీతాలు ఇస్తున్నా రాష్ట్రంగా, ఎక్కువ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రంగా కూడా తెలంగాణ ఉందని మంత్రి తెలిపారు. ఎలాంటి గొడవలు లేకుండా, ప్రశాంతంగా పనులు నిర్వహించుకుంటున్న సంఘం టిజిఓ అని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, సమ్యస్యలన్ని దశలవారిగా పరిష్కరించుకుంటూ వెళ్తామని తెలిపారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో రాష్ట్రాన్ని దేశంలో ముందు వరుసలో నిలిపేందుకు, అలాగే మహబూబ్‌నగర్ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉద్యోగులకు కష్టపడి పని చేయాలని, జిల్లాకు మంచిపేరు తేవాలని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నో జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు వచ్చేలా పథకాలు అమలు చేస్తున్నామని, కెసిఆర్ ఎకో పార్కుతో పాటు, 26వేల ఎకరాలలో జంగిల్ సఫారీ, ఐటి పార్కులో అతిపెద్ద ఎనర్జీ పార్కు, సినిమా థియేటర్, వేయి పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, అధునాతన హంగులతో స్టేడియం నిర్మాణం, జాతీయస్థాయి క్రీడల నిర్వహించే విధంగా తీర్చిదిద్దడం, ఇలాంటివన్ని చేస్తామని మహబూబ్‌నగర్‌ను మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఉద్యోగులను కాపాడుకునే బాధ్యత తనదని తెలిపారు. జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం భవనానికి 50 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించడంతో పాటు, 3,4 అంతస్తులతో భవనాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మించాలని, భవిష్యత్తులో టిజిఓల సభ్యుల చిన్నచిన్న ఫంక్షన్లు, పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్లు చేసుకునేలా నిర్మాణం ఉండాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు వారి ఇబ్బందులు మంచి చెడు చర్చించుకునేందుకు ఒక భవనం అవసరమని, అదేవిధంగా బయటి నుండి వచ్చిన ఉద్యోగులకు జిల్లా కేంద్రంలో అకామిడేషన్‌తో పాటు, ఇతర సౌకర్యం కోసం 3 కోట్ల రూపాయల వ్యయంతో టిజిఓ భవనాన్ని నిర్మిస్తున్నామని జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ చెప్పడం హర్షణీయమని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను సానుకూల దృక్పదంతో పరిష్కరిస్తానని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమానికి జిల్లా టిజిఓ సంఘ అధ్యక్షులు రాజగోపాల్, కార్యదర్శి బక్క శ్రీనివాస్, రాష్ట్ర సెంట్రల్ సెక్రెటరీ సత్యనారాయణలు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, చైర్మన్ కె.సి నరసింహులు, ముడాచైర్మన్ గంజి వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షులు రాజీవ్‌రెడ్డి, సెక్రెటరీ చంద్రనాయక్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నకిష్టన్న, 4వ తరగతి సంఘం జిల్లా అధ్యక్షులు నరెందర్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పరమేశ్‌రెడ్డి, కమర్షియల్ టాక్స్ సంఘం అధ్యక్షులు వెంకటయ్య, పిఆర్‌టియుల సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణగౌడ్,పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు సాయిలు, కిష్టన్న, మార్కెట్ కమిటి చైర్మన్ రహమాన్ పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి..

- బేపీఎస్‌ల జీవితాలతో సర్కార్ ఆటలు
- బిజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ
- జూనియర్, అవుట్‌సోర్సింగ్ కార్యదర్శుల సమ్మెకు మద్దతు

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే12, ప్రభాతవార్త : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల జీవితాలతో సర్కార్ ఆటలడుతుందని, నాలుగేండ్ల నుంచి వారిని రెగ్యులరైజ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని, వెంటనే రెగ్యులరైజ్ చేయాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరసన సమ్మె 15వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా డీకే అరుణ సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. స్థానికంగా ఉండే మంత్రి పంచాయతీ కార్యదర్శుల సమ్మెను పట్టించుకోక పోవడం సరికాదన్నారు. కేసీఆర్ నిరంకుశ వైఖరి కార్యదర్శులపై కక్ష సాధింపు ధోరణి ఇందుకు నిదర్శనమన్నారు. ప్రతి జిల్లాలో సెక్రెటరీలు చేస్తున్న దీక్ష వద్దకు మంత్రులను పంపించి వారి సమస్యలను పరిష్కరించాలని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యదర్శుల డిమాండ్లు పరిష్కరించని యెడల బీజేపీ వారి పక్షాన పోరాడుతుందని తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, యువమోర్చా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి , నాయకుడు ఎన్‌పీ వెంకటేశ్ పాల్గొన్నారు.

కార్యదర్శులకు మద్దతుగా మాట్లాడుతున్న డీకే అరుణ

నిఘా వ్యవస్థను పకడ్బందీగా అమలుపరచాలి..

నారాయణపేట ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : జిల్లాలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు క్రైమ్ స్టాప్ వర్టికల్ ఇంఛార్జ్ సిఐ శ్రీకాంత్‌రెడ్డి అన్ని పోలీస్ స్టేషన్లలోని క్రైమ్ స్టాప్ అధికారులకు, సిబ్బందికి ఒకరోజు విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలోని ప్రజలందరికి తమ ఆస్తులు సురక్షితం అనే భరోసా కల్పిస్తూ అన్ని వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకుని ఎల్లవేళలా నిఘా వ్యవస్థను పకడ్బందీగా అమలు పరుస్తూ పక్కాగా విధులు నిర్వహించం ద్వారా ఆస్తి నేరాలను నిరోధించాలని తెలిపారు. అయినప్పటికి నేరాలు జరిగినట్లయితే తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకుని పరిశోధన నిర్వహించి కేసులను ఛేదించి బాధితులకు వారి సొమ్మును త్వరితగతిన అందే విధంగా చర్యలు తీసుకోవడం ప్రభావవంతమైన సాక్ష్యాలను సేకరించి నేరస్తులకు శిక్ష పడటంలో తనవంతు పాత్రను సమర్థవంగా నిర్వహించాలని తద్వారా ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం, గౌరవం పెరిగే విధంగా కృషి చేయాలని తెలిపారు. క్రైమ్‌స్టాప్ సిబ్బంది టిఎస్ కాప్ అప్లికేషన్‌లోని క్రైమ్‌ప్రోన్ ఏరియాస్ ద్వారా తరచు నేరాలు జరిగే ప్రదేశాలను గుర్తించి గస్తీ నిర్వహించాలని, నేరాలను నిరోధించడానికి ప్రైవేట్ సెక్యూరిటీ వారందరితో నెట్‌వర్కింగ్ ఏర్పాటు చేసుకుని బ్యాంకులు ఎఇఎంల వద్ద అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను తనిఖీ చేస్తూ జనసంచారం లేని ప్రదేశాల్లో తిరుగుతున్న కొత్త వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి నేరస్థలాన్ని సందర్శిస్తూ నేరం జరిగే తీరు పరిశీలిస్తూ నేరానికి పాల్పడే అవకాశం ఉన్న అనుమానితులకు సంబంధించిన ఫొటోలను స్థానిక ప్రజలకు తెలిపి వివరాలను తెలుసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పాత నేరస్తులు రౌడీలు, అనుమానిత వ్యక్తులు ఆస్తి సంబంధిత నేరస్తులు, దొంగసొత్తును కొనే వ్యక్తులు నేరస్తులు కొత్తగా నివాసం ఏర్పాటు చేసుకున్న అనుమానిత వ్యక్తులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి వారిని ప్రతిరోజు తనిఖీ చేస్తూ వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇన్వెస్టిగేషన్ జరిగిన తర్వాత త్వరితగతిన నేర సంబంధిత ప్రదేశానికి చేరుకుని వివరాలను సేకరించి నేరం జరిగిన విధానాన్ని గమనించి పాత నేరస్తులను, సిసి కెమెరాల ద్వారా క్రైమ్ జరిగిన ఏరియాలని చుట్టు పక్కల ప్రజలను, నేరం జరిగేటప్పుడు చూసినటువంటి వ్యక్తులను అందరిని విచారించి నేరస్తులను పట్టుకునేవిధంగా కృషిచేయాలని పోలీస్‌అధికారులకు సిబ్బందికి తెలిపారు. సాధ్యమైనంతవరకు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరం జరగకుండా ముందస్తు నిఘా ఏర్పాటుచేసి ఆకస్మిక తనిఖీలు,నాకాబందీ,కార్డెన్‌సెర్చ్ కార్యక్రమాలను చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తే చాలావరకు జరిగే నేరాలను నియం త్రించవచ్చని సిఐ తెలిపారు. కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్ లోని క్రైమ్ స్టాప్ సిబ్బంది,ఐటికోర్ టీం మొదలగు వారు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న సిఐ

ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని అనుసరించాలి...
-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ పోతుగంటి రాములు

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీసింగ్

కల్వకుర్తి,మే12,ప్రభాతవార్త: మానవాళి యొక్క సుఖశాంతి సౌభాగ్యము,ఆయురారోగ్య,ఐశ్వర్యములను కాంక్షించి లోకోద్ధరణతత్పరులగు మహనీయుల యజ్ఞయాగాది క్రతువులు,జప,తపములు, ప్రవచనములు, భజనల ద్వారా మనలో ఆధ్యాత్మికతను పెంపొందించుటకే స్వామి వారి కళ్యాణోత్సవాలను,యజ్ఞ హోమకార్యక్రమాలు నిర్వహిస్తుంటారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం, యజ్ఞ కార్యక్రమం, కళ్యాణోత్సవ కార్యక్రమాలను శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యజ్ఞ హోమ కార్యక్రమాలకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రీక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయని ఆయన పేర్కొన్నారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు. అనంతరం యజ్ఞ హోమ కార్యక్రమాలకు హాజరైన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా నర్సు వృత్తికి న్యాయం చేసేలా విధులు నిర్వహించాలి
గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

నర్సుకు కేక్ తినిపిస్తున్న కలెక్టర్

గద్వాల ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : రోగులను 24 గంటలపాటు కంటికి రెప్పలా కాపాడే నర్సు ఉద్యోగం చేయడం అదృష్టమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని నర్సింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సింగ్ డే సందర్భంగా నర్సింగ్ కోర్సు నేర్చుకుంటున్న నర్సులకు అభినందనలు తెలిపారు. నర్సు వృత్తి పవిత్రమైనదని, ఎక్కడ నర్సింగ్ బాగుంటుందో అక్కడ ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. డాక్టర్లు సర్జరీ చేశాక పేషంట్‌ను 24 గంటల పాటు జాగ్రత్తగా చూసుకునే నర్సులు చేసే సేవ అమోఘమైనదని కలెక్టర్ తెలిపారు. నర్సులకు రోగుల నుండి యాజమాన్యం నుండి ఒత్తిళ్లు వచ్చినా అణకువతో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. నర్సింగ్ కళాశాలలో స్టడీ క్లాసెస్ అర్థం చేసుకుని ప్రాక్టికల్‌గా నేర్చుకోవాలన్నారు. అర్థం చేసుకునే వయసు కాబట్టి నర్సింగ్‌లో ఉన్న మెలకువలు నేర్చుకుని జీవితంలో పైకి రావాలన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా నర్సు వృత్తికి న్యాయం చేసేలా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలవేశారు. కార్యక్రమంలో డా. హృషాలిని, డా. శశికళ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమల, ఇందిర, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపనఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : జడ్చర్ల, కావేరమ్మపేటలో బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ వచ్చాకే మన సంప్రదాయాలకు, పండుగలకు ప్రాధాన్యత లభిస్తుందన్నారు. అందరు కలిసి మెలిసి సామరస్యంగా పండుగలు జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు.

హాజరైన కాంగ్రెస్ శ్రేణులు...

జడ్చర్ల కేంద్రంలోని కావేరమ్మపేటలో నిర్వహిస్తున్న బొడ్రాయి పండగ ఉత్సవాల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పాల్గొని బొడ్రాయికి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్, వాయిస్ ఛైర్‌పర్సన్ సారిక రామ్మోహన్, మార్కెట్ కమిటి ఛైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బొడ్రాయి పండగలో పాల్గొన్న అనిరుధ్‌రెడ్డి

పద్మావతి టైర్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను సన్మానించిన షాప్ యజమాని

గద్వాల ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు సమీపంలో నూతనంగా శ్రీ పద్మావతి టైర్స్ షాపును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ పూజా కార్యక్రమంలో పాల్గొని యజమాని నాగిరెడ్డితో క్రయవిక్రయాలు జరిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబర్, ధరూర్ వైస్ ఎంపిపి సుదర్శన రెడ్డి, కౌన్సిలర్ నరహరి, శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి మున్సిపాలిటి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా...

కల్వకుర్తి, మే 12 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటిలో ఝాన్సీలక్ష్మి భాయి కాలనీలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులచే చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటిలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్డును ఏర్పాటు చేసి ప్రజలకు, ప్రయాణీకులకు మెరుగైన రవాణా సౌకర్యంతో పాటు అన్ని రకాల వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. కాలనీల్లో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, ఏఈ, కాంట్రాక్టర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సేవా తత్పరులు నర్సులు..

వాసవీక్లబ్ అధ్యక్షులు చిగుళ్లపల్లి జ్యోతి రమణకుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 12 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పట్టణంలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్నిపురస్కరించుకొని ఫ్లోరెన్స్ నైటింగల్ జయంతి సందర్భంగా నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ అధ్యక్షులు చిగుళ్లపల్లి జ్యోతి రమణకుమార్ మాట్లాడు తూ మనిషి చివరి రోజుల్లో కూడా ఎన్నో రకాల ఇబ్బందుల్లో సేవ చేసేటటువంటి గొప్పగణం కలిగిన వాళ్లు నర్సులని, అటువంటి వారిని సన్మానించడం గౌరవించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అనిఆయన అన్నారు. అందుకే ప్రపంచంలోనే ఒక సేవ కలిగిన గొప్ప వ్యక్తులు నర్సులు అని ఆయన అభిప్రాయపడ్డారు. మాచిపెద్ది శివకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని నర్సులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ క్లబ్ కార్యదర్శి కంచర్ల సంపూర్ణ, శ్యాంసుందర్, నర్సులు రాంచందర్,, క్లాస్మెంట్ క్లబ్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

జనసురక్ష యోజనపై అవగాహన సదస్సు

కెటిదొడ్డి,మే 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో నాబార్డు వారి సౌజన్యంతో జనసురక్ష అవగాహన సదస్సులో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీన వికాస్ బ్యాంకు ధరూర్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో కొండాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బ్యాంకులో జరిగే వివిధ రకాల సౌకర్యాల గురించి వివరించారు. సామాజిక భద్రత పథకాలు అయిన ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష భీమాయోజన, అటల్ పెన్షన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ఇండియా జనరల్ ఇన్సూరెన్స్‌ల గురించి వివరించారు. దీనికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసుకుని సామాజిక భద్రత పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. అదే విధంగా కొండాపురం గ్రామానికి చెందిన పద్మమ్మ చనిపోయినందున నామిని స్వామికి ప్రధానమంత్రి సురక్ష యోజన భీమా నుంచి రెండు లక్షల చెక్కును పద్మమమ కుటుంబ సభ్యులకు బ్రాంచ్ మేనేజర్ అందజేశారు. కార్యక్రమంలో ధరూర్ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్‌లు కిశోర్, హుస్సేన్, క్యాషియర్ హనుమంతు నాయుడు, గ్రామపెద్దలు, నాయకులు రాజేష్, నక్కశేఖర్, తిమ్మారెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల

సమ్మెకు దేవరకద్ర సర్పంచ్ సంఘీభావం

● పంచాయతీ కార్యదర్శులకు 10 వేల ఆర్థిక సహాయం

దేవరకద్ర,మే 12 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్‌లో శాంతియుత నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు శుక్రవారం దేవరకద్ర మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండ విజయలక్ష్మి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు తమవంతు సహాయం రూ.10వేలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజేషన్ కోసం నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా వారు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు తమవంతు పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమసస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె కోరారు. అలాగే దేవరకద్రకు చెందిన టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి కూడా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు తెలిపారు.

సమీకృత కలెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

గద్వాల ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : నూతనంగా నిర్మించిన ఐడిఓసి భవన సముదాయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయాల ప్రారంభం త్వరలో జరగనున్నందున అధికారులు ముందస్తు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అన్ని విభాగాలలో ఏర్పాట్లు, ఫర్నీచర్ ఇతర సదుపాయాల ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ హాలులో అధికారులతో మాట్లాడుతూ అందరు అధికారులు ఏ సమయంలో అయినా ఐడిఓసి భవన సముదాయాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఒక్కో ప్రభుత్వ శాఖ ద్వారా పనులు అన్ని పూర్తి చేయాలన్నారు. మళ్లీ ప్రారంభించే తేదీని ప్రకటించనున్నట్లు తెలిపారు. హార్టికల్చర్ శాఖ ద్వారా భవనం బయట, లోపల మొక్కలు, గ్రీనరీ, డయాస్పై ఏర్పాట్లు చేయాలన్నారు. రహదారులు, భవనాల శాఖ రెడ్, గ్రీన్ కార్పెట్ హెలిప్యాడ్ ఏర్పాట్లు, ఇతర వసతులు కల్పించాలన్నారు. ఈడిఎస్‌సి అభివృద్ధి శాఖ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత గురువుల ఆధ్వర్యంలో సర్వమానవ సౌభ్రాతృత్వం ఆశీస్సులు కార్యక్రమం ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపాలిటీ వారు శానిటేషన్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఏడి చేనేత శాఖ విఐపిలకు శాలువాలు, ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్డీఓ,తహసిల్దార్ ప్రోటోకాల్ ప్రకారంగా ఆహ్వానితుల పేర్లు, ఇన్విటేషన్ ఏర్పాటు చూడాలన్నారు. ఆహ్వానితులను సన్నాయి మేళంతో ఆహ్వానించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రూప్ ఫొటోకు సంబంధించి ముందురోజే ట్రయల్ ఏర్పాటు చూడాలన్నారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులు ప్రాజెక్టు ఇతర పనులపై ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాట చేయాలన్నారు. అధికారులందరు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమీకృత కలెక్టర్ భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

రెండు కుటుంబాలకు అభిమన్యుడి ఆర్థికసాయం..

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే12, ప్రభాతవార్త : చివరి మజిలీ సాఫీగా సాగాలని పేద కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ కాలం చేసిన వారి అంత్యక్రియలకు అవస్థలు పడొద్దని తనకు తోచిన మేర ఆర్థికసాయం అందజేస్తూ చేయూతనిస్తున్న బీఆర్ఎస్ యువ నేత, ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డి శుక్రవారం మరో రెండు కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశాడు. రాజాపూర్ మండలం దొండ్లపల్లిలో కత్తెర ప్రభాకర్ (41) అనారోగ్యంతో మరణించాడు. ఈమేరకు అభిమన్యు యువసేన సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి,రూ.5వేల నగదు అందజేశారు. అదేవిధంగా కుచ్చరకల్ గ్రామానికి చెందిన కే పాలమ్మ(52) గుండెపోటుతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న అభిమన్యు యువసేన సభ్యులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించి రూ.5వేల నగదు అందజేశారు. ఇదిలా ఉండగా బీబీనగర్ గ్రామపంచాయతీకి చెందిన లోక్యానాయక్ తండాకు చెందిన పాత్లావత్ భాస్కర్‌నాయక్ కూతురు స్వప్న వివాహానికి బీఆర్ఎస్ పార్టీ యువనేత అభిమన్యు రెడ్డి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈమేరకు యువసేన సభ్యులు శుక్రవారం పెండ్లి మండపానికి చేరుకొని నూతన వధూవరులను ఆశీర్వదించి నగదు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో అభిమన్యు యువసేన గౌరవాధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, కరుణాకర్ గౌడ్, నర్సింహులు, వెంకటయ్య, యాదయ్య, రాఘవేందర్, అనుదీప్, నరేందర్, సర్పంచ్ లక్ష్మీదేవి, వార్డు మెంబర్ చెన్నయ్య, శశిధర్, రామాంజనేయులు, వంశీకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

నూతన వధూవరులకు రూ.10వేల నగదును అందజేస్తున్న అభిమన్యు యువసేన సభ్యులు

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

నర్సులను సన్మానిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, మే12 ప్రభాతవార్త: అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో నర్సులుగా విధులు నిర్వర్తిస్తున్న వారిని డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరిని తమ కుటుంబ సభ్యులుగా భావించి వారికి సేవలు చేస్తూ వారి ఆరోగ్యాలను కాపాడటంలో నర్సులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి నర్సులను గౌవించి మనం సన్మానించుకోవడం వారికి మనమిచ్చే అరుదైన గౌరవమన్నారు. సన్మానించిన వారిలో డాక్టర్లు యశోదభాయి, స్వర్ణలత, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

బాధితులకు ఎల్ఓసీ చెక్కులు అందజేత

ఎల్ఓసీ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే12 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూల్ గ్రామానికి చెందిన శ్రీనాథ్ గత కొన్ని రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న తర్వాత ఆరోగ్యం కుదట పడకపోవడంతో అనారోగ్యానికి గురయ్యాడు. ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్య చికిత్సలు చేయించుకోలేక ఇబ్బందులు పడుతుండటంతో స్థానికులు విషయాన్ని ఎమ్మెల్యేమర్రి జనార్ధన్‌రెడ్డికి వివరించడంతో స్పందించిన ఆయన నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సకు రూ.1లక్ష ఎల్ఓసీ, తెల్కపల్లి మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన ఎం.గణేష్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1లక్ష ఎల్ఓసీ చెక్కులను బాధిత కుటుంబసభ్యులకు అందించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

దౌల్‌సాబ్ దర్గాను దర్శించుకున్న జడ్పీ చైర్‌పర్సన్

గద్వాల ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త: పట్టణంలోని దౌదర్‌పల్లి సమీపంలో ఉన్న దౌల్‌సాబ్ దర్గాను శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వీరి వెంటహన్మంతురెడ్డి,ఇమ్మా నుయేల్, ధరూర్‌రవి, కురువ పల్లయ్య,గణేష్,నరసింహ, అత్తు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ధరూర్,మే 12 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విఆర్ఎ,జెఎసి పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం సమ్మె విరమించి ఏడు నెలలు అయిన సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ధరూర్ మండల అధ్యక్షుడు గోపాల్, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి రఘుపతి, కోశాధికారి తిమ్మప్ప, ఉమ, సుజాత, వివిధ గ్రామాల విఆర్ఎలు పాల్గొన్నారు.

నేడు సయ్యద్ సద్రుద్దిన్ షా ఊర్సు ఉత్సవాలు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 12 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పట్టణంలోని నాగనూలు రోడ్డునలోని సయ్యద్ సద్రుద్దిన్ షా ఖాద్రీ రహమతుల్లా అలై ఊర్సు ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమవుతాయని దర్గా ముతవల్లి షేక్ ఫహీమొద్దిన్ చిస్తీ ఉల్ ఖాద్రీ తెలిపారు. శనివారం రాత్రి మహబూబ్ సుభాని వీధిలోని షేక్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలుదేరి దర్గా వద్దకు చేరుకుంటుందని, అనంతరం దర్గా వద్ద ఖవ్వాలి, ఇతర అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అన్నదానం, ప్రసాద వితరణ, 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దర్గా వద్ద ధార్మిక, అధ్యాత్మిక, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎలు ధర్నా

కెటిదొడ్డి,మే 12 ప్రభాతవార్త : రాష్ట్ర విఆర్ఎ జెఎసి పిలుపు మేరకు శుక్రవారం జరిగిన ధర్నా కార్యక్రమం చేసి సమ్మె విరమించి ఏడు నెలలైనా విఆర్ఎలకు అసెంబ్లీ సాక్షిగా సాక్షిగా ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని మాకు న్యాయం జరగాలని విఆర్ఎలు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరసింహ, కొండయ్య,నారాయణ,వివిధ గ్రామాల విఆర్ఎలు పాల్గొన్నారు.

ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

దేవరకద్ర,మే 12 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహి స్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనం తరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వ ర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఘనంగా కుంకుమార్చన: దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చనపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

దేవరకద్ర,మే 12 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం 489 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2089 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1609 ధర పలికింది. అలాగే 17 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1449 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.1409 ధర పలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

ఈనెల 15 నుంచి క్రీడాపోటీలు..

కెటిదొడ్డి,మే 12 ప్రభాతవార్త : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కప్ 2023 మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 15వతేదీ నుండి 17 వరకు మండల పరిధిలోని పాతపాలెం గ్రామంలో కెటిదొడ్డి మండల కేంద్రంలో నిర్వహించనున్నారు. 15న వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్, 16న కబడ్డి, 17న వాలీబాల్, కబడ్డి, ఫైనల్స్ ముగింపు వేడుకలు నిర్వహిస్తామని ఎంపిడిఓ మహ్మద్ ఆజార్ మొహిద్దిన్ తెలిపారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 8 గం.లకు క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలని తెలిపారు. అందరు క్రీడాకారులు డ్రెస్‌కోడ్ పాటించాలని కెటిదొడ్డి మండల ఎంపిడిఓ మహ్మద్ ఆజార్ మొహిద్దిన్ తెలిపారు.

వివాహ వేడుకకు హాజరైన వీరబ్రహ్మచారి

నవాబ్‌పేట,మే 12 ప్రభాతవార్త : నవాబ్‌పేట మండలంలోని పోమాల్ గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మచారి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు లక్ష్మినారాయణ, మండల జనరల్ సెక్రెటరీ కొందుటి రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు కమలాకర్, బిజెపిఎం మండల అధ్యక్షులు బుడ్డోళ్ల ఆంజనేయులు, బూత్ అధ్యక్షులు మందుల యాదగిరి, ఇప్పటూరి వెంకటేష్, ఎం. యాదయ్య, శ్రీనివాస్‌చారి,ఆంజనేయులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే

కెటిదొడ్డి,మే 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని మల్లాపురం తండా గ్రామంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ సురేష్‌నాయక్ మాధురిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. కార్యక్రమంలో కెటిదొడ్డి బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్సులను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

ఉట్కూర్,మే 12 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఇంటర్నేషనల్ నర్సరీ డే సందర్భంగా ఉట్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తున్న నర్సులను సన్మానించి వారిచే కేక్ కట్ చేయించారు. ప్రభుత్వ వైద్యశాలలో వారి సేవలు వెలకట్టలేనివని వారి సేవలు అమోఘమని అన్నారు. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ సూర్యప్రకాష్‌రెడ్డి, వంశీచంద్‌రెడ్డి, వసంత్‌కుమార్, శంకర్, జయప్రకాష్, రమేష్‌బాబు, నరసింహరాజు, భరత్, డా. వంశీచంద్‌రెడ్డి, వైద్యశాల సిబ్బంది మణిమాల, కావ్య, మహేశ్వరి, కవిత పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కెటిదొడ్డి,మే 12 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల పరిధిలోని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గంగన్‌పల్లి గ్రామంలో ఎంపిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి మనోహరమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అదే విధంగా కుటుంబ సంక్షేమశాఖ ద్వారా కెటిదొడ్డి మండలంలోని ప్రతి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు ఏ కంటి సమస్య ఉన్నా నివారించేందుకు నాణ్యమైన వైద్యం కల్పిస్తూ ఉచితంగా అద్దాలు అందించడం పేద ప్రజలు చేసుకున్న అదృష్టమని సర్పంచ్‌లు అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకోవాలని గ్రామ ప్రజలనుద్దేశించి ఆయన కోరారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారిఅబ్దుల్ సయ్యద్‌ఖాన్,గ్రామ సర్పంచ్ గోవిందమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్‌రావు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వివాహ శుభకార్యాలలో ప్రశాంత్‌రెడ్డి

దేవరకద్ర,మే 12 ప్రభాతవార్త : దేవరకద్ర మండలంలో శుక్రవారం జరిగిన వివాహ శుభకార్యాలలో టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులతో పాటు ప్రశాంత్‌రెడ్డి, యువసేన నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

రోడ్డుపై ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 12 ప్రభాతవార్త: తిమ్మాజిపేట మండలంలోని అవంచ-ఆర్‌సీ తండా గ్రామాల మధ్యలోని బీటీ రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యాన్ని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట దిగుబడి, కొనుగోలు కేంద్రాల పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సొసైటీఅధికారులు సంచులు ఇవ్వడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, నింపిన ధాన్యం బస్తాలు లోడ్ చేయానికి సమయం తీసుకుంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి డీఎస్ఓ, సొసైటీ సీఈఓలతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే రైతు లందరికి బస్తాలు అందజేయాలని ఆదేశించారు. నింపిన ధాన్యం బస్తాలను వెంటనే లోడ్ చేయాలన్నారు. ఎవరైన అధికారులు ఇబ్బంది పెడితే తనకు ఫోన్ చేయాలని తన పర్సన్ నెంబర్ రైతులకు అందించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

దళితబంధు యూనిట్లపై ఎంపీడీఓలతో సమీక్షా సమావేశం

దళిత బంధు యూనిట్ల లబ్ధిదారులతో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలి: నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 12 ప్రభాతవార్త: జిల్లాలో మొదటి విడత మంజూరైన దళిత బంధు యూనిట్ల లబ్ధిదారులతో కలిసి ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో దళితబంధు యూనిట్లపై ఎంపీడీఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుబంధు మొదటి విడతలో నియోజకవర్గంలో 100 మందిని, అదే విధంగా చారకొండ మండలంలో 100శాతం దళిత కుటుంబాలకు దళితబంధు యూనిట్లు మంజూరు చేశామని, వీటిలో కొన్ని ట్రాన్స్‌పోర్ట్ రంగానికి చెందినవి కాగా మరికొన్ని వ్యవసాయ అనుబంధ రంగాలు, చిరు వ్యాపారం వంటివి ఉన్నాయన్నారు. మండల అభివృద్ధి అధికారులు ప్రతి లబ్ధిదారుడితో కలిసి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, వారికి ఏమైనా నైపుణ్య శిక్షణ అవసరం ఉందా అనేది తెలుసుకొని నివేధిక ఇవ్వాలని ఆదేశించారు. దళిత బంధు నిర్వహణ బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. లబ్ధి దారులకు సరైన అవగాహన కల్పించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాల్సిన బాధ్యత మండల అభివృద్ధి అధికారులపై ఉందన్నారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి రాంలాల్, పీడీడీఆర్‌డీఓ నర్సింగ్‌రావు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

మంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 12 ప్రభాతవార్త: రాష్ట్ర గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మన్ననూర్ పర్యటనకుఏర్పాట్లు పకడ్బందిగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్‌ద్వారా సంబంధిత అధికారులకు మంత్రి పర్యటన సన్నద్ధతపై దిశ నిర్ధేశం చేశారు. మే 15న మధ్యాహ్నం మంత్రి సత్యవతి రాథోడ్ మున్ననూర్‌కు చేరుకొని 16న వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు, లబ్ధిదారులకు ఇవ్వాల్సిన యూనిట్లు అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించారు. లబ్ధిదారులకు సమాచారమిచ్చి యూనిట్ల గ్రౌండింగ్ స్థలానికి తీసుకొని రావాలన్నారు. సభాస్థలికి మైక్‌సెట్, తాగునీటి ఏర్పా ట్లు పకడ్బందిగా చేయాలని అధికారులను ఆదేశించారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

15వ తేదీలోగా క్రీడాకారులు దరఖాస్తులు చేసుకోవాలి

ఇటిక్యాల,మే 12 ప్రభాతవార్త : సీఎం కప్ క్రీడా పోటీలలో పాల్గొనేందుకు ఈనెల 15వ తేదీ సోమవారం సాయంత్రంలోగా ఆ గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఓ రాఘవ కోరారు. 16వ తేదీన మండల కేంద్రంలో అథ్లెటిక్, కబడ్డి, ఖోఖో, వాలీబాల్ ఇతర క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. 15 సంవత్సరాలు పైబడి 36 సంవత్సరాలలోపు వారు సీఎం కప్ క్రీడల పోటీల్లో పాల్గొనేందుకు అవ కాశం కలదని 15వ తేదీలోగా పంచాయతీ కార్యదర్శుల దగ్గర క్రీడాకారులు నమోదు చేసుకోవాలని ఎంపిడిఓ రాఘవ సూచించారు. అదే విధంగా శుక్రవారం మండల పరిధిలోని వేముల గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చేస్తున్న భూమి చదును పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. కూలీలు సమయపాలన పాటించి కేటాయించిన పనులను పూర్తిచేసే విధంగా చూసుకోవాలని కూలీలకు వివరించారు. వీరివెంట ఇంఛార్జి పంచాయతీ కార్యదర్శి దిలీప్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు -మన బడి పనులను సకాలంలో పూర్తి చేయాలి

నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు

ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలిస్తున్న డీఈఓ గోవిందరాజులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 12 ప్రభాతవార్త: మన ఊరు - మన బడి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఆదేశించారు. శుక్రవారం తాడూర్ మండలం మేడిపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మన ఊరు - మన బడిఅభివృద్ధి పనులను డీఈఓ సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్లు, ప్రహరిగోడ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. జూన్ మాసంలో పాఠశాలలు తిరిగి పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మన ఊరు మన బడి పనులనుత్వరితగతిన పూర్తిచేయాలని ఆయన అధికారులకు సూచించారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు

ధరూర్,మే 12 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాకేత్‌రెడ్డి అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన వధూవరులకు కానుకలు అందజేశారు. కార్యక్రమంలో డిఆర్ విజయ్‌కుమార్, ధరూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మన్నవురం సర్పంచ్ మహబూబ్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గద్వాల కుర్మన్న,ఎంపిటిసి దవులన్న,యూత్ ప్రధాన కార్యదర్శి ఎస్. సంజీవ్‌స్మాట్, సత్యన్న, జగన్, తిమ్మప్ప పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

వెల్దండ, మే 12 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన శ్యాంపురి శ్రీనివాసులు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ శుక్రవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేలను మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ఫౌండేషన్ సభ్యులు అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కొండలుయాదవ్, అల్లాజీ, జగన్, వెంకటేష్, వెంకటేష్‌యాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

కల్వకుర్తి, మే 12 ప్రభాతవార్త: వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జోగు లింగమయ్య (55) అనే వ్యక్తి మే 11వ తేదీన పని నిమిత్తం కల్వకుర్తి పట్టణానికి వచ్చి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో వెతికారు. ఎక్కడ ఆచూకీ లభ్యం కాకపోవడంతో లింగమయ్య కుమార్తె జోగు స్వాతి కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

అదృశ్యమైన వ్యక్తి లింగమయ్య

రైతులను ఇబ్బందులకు గురి చేసే మిల్లులను బ్లాక్ జాబితాలో ఉంచుతాం..!

- నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 12 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులెవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ మండలంలోని గుడిపల్లి గ్రామంలో రైతులు తమ పంట పొలాల్లో హార్వెస్టర్‌తో వరి ధాన్యాన్ని కోసి ధాన్యం సేకరించే ప్రక్రియను ఆయన పరిశీలించారు. వరి కోతలు, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, ఆరబెట్టే దశలో ఉన్న ధాన్యంలో తాలు ఏ దిశలో వస్తుందని తదితర అంశాలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల వద్ద ధాన్యాన్ని మొత్తం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. గుడిపల్లిలోని సీతరామాంజనేయ రైస్‌మిల్, తాడూర్‌లోని లక్ష్మీ నరసింహ రైస్ మిల్లులను ఆయన అకస్మికంగా తనిఖీ చేసి మిల్లులో ఉన్న ధాన్యాన్ని సేకరించి ఒక గాజు గ్లాసులో నీటిని పోసి వడ్లను ఆ నీటిలో పోసి ధాన్యంలోకి తాలు శాతాన్ని పరిశీలించారు. రైతులకు తాలు పేరుతో మోసం చేస్తే మిల్లర్లపై చర్యలు తీసుకుంటూ మిల్లులను బ్లాక్ జాబితాలో ఉంచుతామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఏ మిల్లులు కూడా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

తాలు శాతాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోతిలాల్

ప్రొబేషనరీ పీరియడ్ పూర్తైన కార్యదర్శులకు పర్మినెంట్ ఆర్డర్స్ ఇవ్వాలి

నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 12 ప్రభాతవార్త: ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ఉద్యోగ భద్రతకల్పించాలని డిమాండ్ చేస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జూనియర్ పంచాయతీ ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొబేషనరీ పీరియడ్ పూర్తైన కార్యదర్శులకు పర్మినెంట్ ఆర్డర్స్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తాము విధులు నిర్వర్తించామని, ప్రభుత్వంపై నమ్మకంతో శాయశక్తుల గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడి 79 అవార్డులు పొందడానికి కృషి చేశామన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శులుఅధికారులకు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

న్యాయమూర్తి సబిత కౌన్సిలింగ్‌తో ఒక్కటైన దంపతులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 12 ప్రభాతవార్త: కుటుంబ కలహాలతో కోర్టు ను ఆశ్రయించిన దంపతులు న్యాయమూర్తి సబిత ఇచ్చిన కౌన్సిలింగ్ ద్వారా తిరిగి ఒక్కటయ్యారు. పెద్దకొత్తపల్లి మండలం పెద్ద కార్పాముల గ్రామానికి చెందిన ఎం.అనూష మరియు ఎం.రాముడు దంపతులకు 2022 డిసెంబర్ 4న పెద్దల సమక్షంలో వివాహమైంది. అయితే కుటుం బ కలహాల కారణంగా వారు విడిపోవాలని నిర్ణయించుకొని నాగర్‌కర్నూల్ జిల్లాలోని న్యాయ సేవా సంస్థలో విడాకుల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. అయితే జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సవిల్ జడ్జీ సబిత ఆధ్వర్యంలో 3 వాయిదాలు అనంతరం శుక్రవారం న్యాయమూర్తి చొరవతో ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా విడిపోదామనుకున్న జంటను ఒక్కటి చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఫిర్యాదు దారులు ఇద్దరికి సంస్థ కార్యాలయంలో పూల దండలు మార్పించి దంపతులను ఒక్కటి చేసి కాపురంలో చిన్న చిన్న గొడవలు జరగడం సహజంగా ఉంటాయని,వాటిని ప్రేమతో, సున్నితంగామన్నించుకుంటూ జీవిస్తే జీవి తంలో ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండెంట్ దేవిక, సిబ్బంది పుష్పలత తదితరులు ఉన్నారు.

న్యాయమూర్తి సబిత ఆధ్వర్యంలో ఒక్కటైన జంట

పార్టీ ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, మే 12 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని శంకర్‌కొండ తాండకు చెందిన మహిపాల్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త. ఇటీవల బైక్ ప్రమాదంలో మృతి చెందడంతో మృతుడికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో ప్రమాద భీమా ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మృతుడి భార్య సోనికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికి అండగా ఉండే పార్టీ బీఆర్ఎస్ పార్టీయేనని ఆయన అన్నారు. అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీలు అందిస్తూ సీఎం కేసీఆర్ అపద్బాందుడిలా అండగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సర్పంచ్‌లు మైసయ్య, అంజయ్య, కుమార్, నాయకులు ఉప్పు ఆంజనేయులు, పార్టీప్రధాన కార్యదర్శి ఆలీ,సమీర్ అహ్మెద్ షేక్, గజిని శ్రీను ఉన్నారు.

విఆర్ఎలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

ఇటిక్యాల,మే 12 ప్రభాతవార్త: అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ విఆర్ఎలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మండల విఆర్ఎలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు విఆర్ఎలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో విఆర్ఎల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్ఎలకు పేస్కేల్ జీతం అమలు చేయాలని అర్హత విఆర్ఎలకు ప్రమోషన్లు కల్పించాలని అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే అన్ని అలవెన్స్‌లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా ముగిసిన అనంతరం ప్రభుత్వం విఆర్ఎలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరుతూ తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, డిప్యూటి తహసిల్దార్ నందినికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో విఆర్ఎల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, మండల విఆర్ఎల జెఎసి సంఘం ఛైర్మన్ బీసన్న, అధ్యక్షుడు గోపన్న, సహాయ కార్యదర్శి సింగోటం, విఆర్ఎలు, మహేష్, పరశురాముడు, మన్యం, నాగేష్, భాష, రంగమ్మ, రాముడు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న మండల విఆర్ఎలు

వైష్ణవిని సన్మానిస్తున్న జనసురక్ష సభ్యులు

మూసాపేట, మే12, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివి పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన వైష్ణవి ఉన్నత చదువులకు జన సురక్ష ఫౌండేషన్ చేయూనందిస్తుందని ఫౌండేషన్ అధ్యక్షుడు దేవరకద్ర బాలన్న తెలిపారు. ఈమేరకు శుక్రవారం వైష్ణవిని అభినందించి శాలువాతో సన్మానించిరూ.5వేల నగదుఅందజేశారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులుఆర్థిక ఇబ్బందులతో బాధపడేవారికి ఫౌండేషన్‌నుంచి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు బుచ్చన్నయాదవ్, అంజన్‌యాదవ్, రాగులశివ, వినోద్, భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు..

- ఎమ్మెల్యే ఆల సహకారంతో విడుతల వారీగా అందజేస్తాం : ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే12, ప్రభాతవార్త ః అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు అందజేస్తామని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని మద్దిగట్లలో నిర్మిస్తున్న 80 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో మద్దిగట్లకు 80 ఇండ్లు మంజూరయ్యాయని గుర్తు చేశారు. త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి వీలైనంత త్వరలో అర్హులకు ఇండ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తామని పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి సర్కార్ కృషి చేస్తున్నదని, మంచిచేసే ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రియాంక ఓంకార్‌రెడ్డి,ఉపసర్పంచ్ పిట్టల శేఖర్, వెంకటయ్య, సూపర్‌వైజర్ వెంకటేశ్ పాల్గొన్నారు.

మద్దిగట్లలో డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలిస్తున్న ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి

కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ

వంగూరు, మే 12 ప్రభాతవార్త: వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొండా రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమా న్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్ట ర్ కె.సుధాకర్‌లాల్ అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు అమలును విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఏ విధమైన అలసత్వం ప్రదర్శించకుండా నిర్ధేశించిన లక్ష్యాన్ని చేరాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి కంటి వెలుగు అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంటి వెలుగు క్యాంపు వైద్యాధికారులు బావండ్ల వెంకటేష్, నటరాజ్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ధరూర్,మే 12 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విఆర్ఎ,జెఎసి పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం సమ్మె విరమించి ఏడు నెలలు అయిన సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ధరూర్ మండల అధ్యక్షుడు గోపాల్, ఉపా ధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి రఘుపతి, కోశాధికారి తిమ్మ ప్ప, ఉమ, సుజాత, వివిధ గ్రామాల విఆర్ఎలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎంపిపి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి

కెటిదొడ్డి,మే 12 ప్రభాతవార్త: మండల పరిధిలోని గంగన్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అగ్రికల్చర్, ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి మనోహరమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల తడిసిపోయిన రైతులు ధాన్యం కూడా కొనుగోలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు భరోసా ఇచ్చారని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు కావడం లేదన్నారు. రైతుబంధు, రైతుభీమా, వ్యవసాయానికి 24 గంటలు కరెంటు సరఫరా రైతు కళ్లాలలో ధాన్యం కొనుగోలు తదితర కార్యక్రమలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి లావణ్య, ఐకెపి సిసి పరుష, గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, గోవిందురెడ్డి, చాంద్, జయన్న పాల్గొన్నారు.

విద్యార్థి ఉన్నత చదువులకు చేయూత

నేడు విద్యుత్ అంతరాయం

ధరూర్,మే 12 ప్రభాతవార్త : మండల కేంద్రంలో విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నందున ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు లైన్ క్లియర్ తీసుకుంటారు. ఈ ఫీడర్ పరిధిలో ఉన్న విద్యుత్ పవర్ సప్లై ఉండదు. విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ నాగరాజు తెలియజేశారు. మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ వినియోగదారులు అందరు కూడా సహకరించాలని కోరారు.

బిజెపి పాలనలో మహిళల పరిస్థితి దారుణం

భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఇందిర

వీపనగండ్ల,మే 12 ప్రభాతవార్త : బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందిర విమర్శించారు. సిపిఐ ఇంటింటికి పాద యాత్రలో భాగంగా వీపన గండ్ల మండలం కొర్లకుం టలో ప్రసంగించారు. ఉత్త రప్రదేశ్‌లో ఇద్దరు మహిళ లను చంపి చెట్లకు వేలాడ దీశారని, కాశ్మీర్ ఉన్నావ్ లో మైనర్ బాలికలు అ త్యాచారం చేసి చంపారని ఆరోపించారు. మహిళలను పూజించాలని బిజెపి మాటల్లో చెబుతుందని, ఆచరణలో అన్యాయం చేస్తోందన్నారు. బిజెపి పాలిత గుజరాత్‌లో బిల్కన్ భానుపై సామూహిక అత్యాచార కేసులో యా వజ్జీవ కారాగార శిక్ష పడ్డ 11 మందికి బిజెపి ప్రభుత్వం క్షమాబిక్ష పెట్టిందని ఇంతకంటే దారుణం ఏముంటుందని ప్రశ్నించారు. మహిళలపై అత్యాచారాలు, హత్యలు బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఎక్కువ అని ఆరోపించారు. బేటీ బచావో భేటీ పడావో నినాదం ఇచ్చిన ప్రధానమంత్రి పాలిత రాష్ట్రాల్లోనే ఎక్కువ అని ఆరోపించారు. ప్రధానమంత్రి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మహిళా రెజ్లర్లు తమపై ఎంపి బ్రిజ్‌భూషణ్ లైంగిక దాడికి పాల్పడ్డారని శిక్షించాలని ఆందోళన చేస్తున్నా పలకడం లేదన్నారు. పైగా పోలీసులు వారిపై దాడి చేశారని ఆరోపించారు. బిజెపిని గద్దెదించాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ, రాష్ట్ర సమితి సభ్యుడు ఫయాజ్, నాయకులు గోపాల్, శివుడు, టి.నరసింహ, ప్రేమ్‌కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కమ్మిడి స్వామి నూతన రైస్‌మిల్ ప్రారంభోత్సవం

కెటిదొడ్డి,మే 12 ప్రభాతవార్త : నందిన్నె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుర్వ వీరన్న నూతన మిల్లు ప్రా రంభోత్సవ కార్యక్రమంలో ముందుగా మిల్లుకు పూజా కార్యక్రమాలు చేసి కొబ్బరి కాయ కొట్టి వీరన్న దంప తులచేతుల మీదుగా మిల్లు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరన్న మా ట్లాడుతూనందిన్నె గ్రామం లో రైతులు పండించే వ రిధాన్యాన్ని మిల్లుకు తెచ్చి వడ్లనుమిల్లు ఆడించి బి య్యాన్ని తమకుగిట్టుబాటు వచ్చే విధంగా అమ్ముకునేవారు. అప్పట్లో ఉన్న మిల్లును తీసివేసి కొత్త పరిజ్ఞానంతో తయారు చేసిన మిల్లును తయారు చేయడం జరిగింది. వరి ధాన్యాన్ని మిల్లు ద్వారా ఎక్కువ నూకరాకుండా రైతులకు ఆదాయంవచ్చేవిధంగా కొత్తపరిజ్ఞానంతో తయారుచేసిన మిల్లును మన గ్రామ రైతుల కొరకు ప్రారంభోత్సవం చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని రైతు బాగుంటే గ్రామం బాగుంటుందన్నారు. గ్రామం బాగుంటే మనదేశం బాగుంటుందని అన్నారు. కా ర్యక్రమంలో గ్రామ పెద్దలు సప్లయ్ ఆంజనేయులు, గిడ్డప్ప, గోవిందు, మహాదేవ్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

వీపనగండ్ల, మే 12 ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన పలువురు కుటుంబాల ఆహ్వానం మేరకు బక్కిమహేష్ వివా హ వేడుకకు ఎమ్మెల్యే బీ రం హర్షవర్ధన్‌రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దయ్యప గంగ య్య దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడు పరశురాముడు ప్రధాన వేడుకలో పాల్గొన్నారు. అలాగే బోయ లక్ష్మయ్య ఆహ్వానం మేరకు వారి కుమారుడు నరేష్ ప్రధాన వేడుకకు హాజరై పెళ్లి కుమారులను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో ఎంపిపి కమలేశ్వర్‌రావు, ఛైర్మన్ రామన్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చాపల సాయిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్, ఎత్తం బాలస్వామి, కరుణాకర్‌రెడ్డి, వేటూరి కురుమయ్య, రవిందర్, ప్రహ్లాద్‌రెడ్డి, శేఖర్, అనుకలి శేఖర్‌లు ఉన్నారు.

కల్వకుర్తి మున్సిపాలిటి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా...

కల్వకుర్తి, మే 12 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటిలో రూన్సీలక్ష్మి భాయి కాలనీలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులచే చేపట్టిన సీసీ రోడ్డు పనులను శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మున్సిపాలిటిలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్డును ఏర్పాటు చేసి ప్రజలకు, ప్రయాణీకులకు మెరుగైన రవాణా సౌకర్యంతో పాటు అన్ని రకాల వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. కాలనీల్లో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, ఏఈ, కాంట్రాక్టర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సేవా తత్పరులు నర్సులు..

వాసవీక్లబ్ అధ్యక్షులు చిగుళ్లపల్లి జ్యోతి రమణకుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 12 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పట్టణంలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్నిపురస్కరించుకొని ఫ్లోరెన్స్ నైటింగ్ గల్ జయంతి సందర్భంగా నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ అధ్యక్షులు చిగుళ్లపల్లి జ్యోతి రమణకుమార్ మాట్లాడు తూ మనిషి చివరి రోజుల్లో కూడా ఎన్నో రకాల ఇబ్బందుల్లో సేవ చేసేటటువంటి గొప్పగణం కలిగిన వాళ్లు నర్సులని, అటువంటి వారిని సన్మానించడం గౌరవించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అనిఆయన అన్నారు. అందుకే ప్రపంచంలోనే ఒక సేవ కలిగిన గొప్ప వ్యక్తులు నర్సులు అని ఆయన అభిప్రాయపడ్డారు. మాచిపెద్ది శివకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని నర్సులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో వాసవీక్లబ్ క్లబ్ కార్యదర్శి కంచర్ల సంపూర్ణ, శ్యాంసుందర్, నర్సులు రాంచందర్,, క్లాస్మెం ట్ క్లబ్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

పద్మావతి టైర్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను సన్మానించిన షాప్ యజమాని

గద్వాల ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు సమీపంలో నూతనంగా శ్రీ పద్మావతి టైర్స్ షాపును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సి పల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ పూజా కార్యక్రమంలో పాల్గొని యజ మాని నాగిరెడ్డితో క్రయవిక్రయా లు జరిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబర్, ధరూర్ వైస్ ఎంపిపి సుదర్శన రెడ్డి, కౌన్సిలర్ నరహరి, శ్రీనివా సులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగడ్డ నుంచి పిల్లలమర్రి వరకు రోడ్డు పునరుద్ధరణ..

అభివృద్ధిలో ముందుంచుతాం:ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే12, ప్రభాతవార్త : అభివృద్ధిలో మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లోనూ ముందుంచుతామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ డైట్ కళాశాల నుంచి పిల్లలమర్రి వరకు రూ.1.57కోట్ల వ్యయంతో 2.85 కిలోమీటర్ల మేర ఉన్న రోడ్డు పునరుద్ధరణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. మహబూబ్‌నగర్ 2014కు ముందు ఎలా ఉన్నది..ఇప్పుడు ఎట్లుందో ప్రజలు గమనించాలన్నారు. కనీసం తాగడానికి కూడా నీళ్లు లేని దుస్థితి ఉండేదన్నారు. 14రోజులకు ఒకసారి నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేదని, మరి ప్రస్తుతం మిషన్ భగీరథ పైప్ లైన్ వేసి ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చి నిత్యం శుద్ధజలాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. ట్యాంక్ బండ్ సుందరీకరణ, ఐల్యాండ్, తీగల వంతెన, పక్కనే శిల్పారామంతో పట్టణానికి పర్యాటక శోభను తీసుకొచ్చామని తెలిపారు. ఇటీవల ప్రారంభించిన ఐటీ అండ్ ఎనర్జీ పార్క్ దివిటిపల్లి వద్ద యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. రానున్న నాలుగేండ్లలో ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఉపాధి, ఉద్యోగ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. అనంతరం మహబూబ్‌నగర్ , కొత్తగంజ్ పోచమ్మ ఆలయం సమీపంలో బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ వచ్చాకే మన పండుగలకు, సంప్రదాయాలకు గౌరవం దక్కిందన్నారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ ఛైర్మన్ గణేశ్, కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఈఈ స్వామి, డిప్యూటీ ఈఈ సంధ్య, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే..

నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాల్సిందే:మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్,జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి

ఉండవెల్లి,మే 12 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ నిన్న వచ్చిన వ్యవసాయ మంత్రి ఎందుకు పర్యటించారు. రైతులు పడుతున్న కష్టాల గురించి ముఖ్యంగా వరి పండించిన రైతులు, మొక్కజొన్న పండించిన రైతులు అకాల వర్షాలకు తడిసిన ధాన్యం చూసి బాధపడుతూ ఉంటే వాళ్ల గురించి ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు. ఈ వ్యవసాయ మంత్రి నష్టపోయిన రైతుల కోసం మాట్లాడకుంటే ఎవరి కోసం మాట్లాడతారు. ఈ టిఆర్ఎస్ నాయకులు రైతులకు 24 గంటల కరెంటు ఇస్తు నానమని జూట మాటలు చెబుతున్నారన్నారు. వాస్తవానికి ఎన్నిసార్లు కరెంటు పోయి వస్తుందో ఈ ప్రజలకు తెలుసన్నారు. ఇక్కడ ఉన్న టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు వాళ్ల లాభాల కోసమే పని చేస్తున్నారన్నారు. జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రకాలుగా రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతులు వ్యవసాయం కోసం రుణాలు తీసుకుంటే క్రాప్ ఇన్సూరెన్స్ అని డబ్బులు కట్ చేస్తున్నారు. కానీ ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు ఆ ఇన్సూరెన్స్ అమౌంట్ ఇవ్వడం లేదనేది వాస్తవమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నరెందర్‌నాయుడు, సర్పంచ్ నాగేష్, మండల అధ్యక్షుడు గోపాల్, నాయుం, నాగరాజు, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జమాల్, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కిఫాయత్, జిల్లా జనరల్ సెక్రెటరీ అలెగ్జాండర్, మైను కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

సిబిఎస్ ఫలితాలలో ఎర్రవల్లి సరస్వతి స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత

ఇటిక్యాల, మే 12 ప్రభాతవార్త : సిబిఎస్ పదవ తరగతి ఫలితాలు విడుదల కాగా మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి టెక్నో స్కూల్ విద్యార్థులు 100శాత ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో చదువుకుంటున్న 45 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 45 మంది విద్యార్థుల్లో 500 మార్కులకు గాను 39 మంది విద్యార్థులు 400లకు పైగా మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మొట్టమొదటి సిబిఎస్ఈ పాఠశాలను ఎర్రవల్లి చౌరస్తాలో సరస్వతి టెక్నో పాఠశాలలో కొనసాగుతుండగా పాఠశాలలోని అందరు విద్యార్థులు 90శాతంకన్నా ఎక్కువ శాతం మార్కులు రావాలని దృష్టి సారించి విద్యార్థులు విద్యలో ఒకరిద్దరు ఫస్ట్ కాకుండా మొత్తం విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో ఎర్రవల్లి సరస్వతి టెక్నో పాఠశాల ఫలితాలలో రాణిస్తుంది. అందులో భాగంగా విడుదలైన 10వ తరగతి సిబిఎస్ఈ ఫలితాలలో అక్షిత్‌కుమార్‌కు 500ల మార్కులకు గాను 482 మార్కులు (97శాతం), విజ్జి 500ల మార్కులకు గాను 480 మార్కులు (96 శాతం), అంజి 500 మార్కులను గాను 474మార్కులు సాధించారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంతో ఉపాధ్యాయ సిబ్బందికి, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నెట్టెంపాడు లిఫ్ట్ ఫేస్2 ఎంసిబి పేలి ఇద్దరికి తీవ్ర గాయాలు

ధరూర్,మే 12 ప్రభాతవార్త : మండల పరధిలోని నెట్టెంపాడు లిఫ్ట్ ఫేస్2లో ఇద్దరు వర్కర్లు పనిచేస్తూ ఎంసిబి మార్చడానికి వెళ్లగా అక్కడ అనుకోకుండా ఎంసిబి పేలి ఇద్దరికి మొఖం కాలిపోయింది. ఆ ఇద్దరికి గద్వాల ప్రభుత్వ ఏరి యా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. అయితే కళ్లల్లో మంట ఎ క్కువగా ఉందని వారు చెప్పగా డాక్టర్ పరిశీలించి ఇప్పుడే ఎటువంటి విషయం చెప్పలేమని పరిశీలనలో ఉంచామని రెండు మూడురోజుల్లో చెప్పగలమని చె ప్పారు. ఈ విషయంపై కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్సకై కర్నూలుకు తీసుకెళ్లడం జరిగింది. అక్కడ తోటి వర్కర్లను ఎలా జరిగిందని ఆరా తీయగా వారు అసలు ఎలక్ట్రిషన్స్ కాదు స్వీపర్ అని తెలిసింది. కాంట్రాక్టర్ ఇలా ప్రతిరోజు వర్కర్లను వేధిస్తూ అన్ని పనులు చేయించుకుంటారని, చివరికి లాట్రిన్లు కాని క్లీన్ చేయిస్తారని వర్కర్లు చెప్పారు. ఈ విషయం గోప్యంగా పెట్టండని లేనిచో మా ఉద్యోగాలు పోతాయని వాపోయారు. ఈ విషయమై అక్కడి సైట్ ఇంజనీరును ప్రశ్నించగా వారికి అన్ని వసతులు కల్పించామని ఏదైనా కంపెనీ కాంట్రాక్టర్లు భరిస్తారని చెప్పారు. వర్కర్ల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అక్కడ పని చేస్తున్న ఏ వర్కర్లకు ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదని సీట్ కిట్లు లేక ఇటువంటి ప్రమాదాలకు గురవుతున్నారని మళ్లీ ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు.

ప్రమాదంలో గాయడిన వ్యక్తులు

పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి: ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : పెం డింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కారం చేయా లని మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ అధికారులను ఆదే శించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ నరసిం హ పోలీస్ సిబ్బందికి నెలవారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల గురించి వాటిని త్వరితగతిన పూ ర్తిచేయమని అధికారులకు ఆదేశాలిచ్చారు. కేసుల విచాం ణలో క్వాలిటీ పారదర్శకత ఉండాలని అన్నారు. ప్రతి దరఖాస్తుని క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే దరఖాస్తు దారులకు న్యాయం చేకూర్చాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి, ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి త్వరితగతిన నివారణ చర్యలు చేపట్టామన్నారు. సైబర్ నేరాల కూడా చాలా జరుగుతున్నాయి. కావున పోలీస్ కళాబృందం ద్వారా ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు పెట్టి తెలియ జేయాలని పేర్కొన్నారు. గతనెలలో ఉత్తమ పనితీరును కనబర్చిన పోలీస్ సిబ్బందికి రివార్డులు అందజేశారు. గతనెలలో జిల్లాలోని వివిధ బందోబస్తులో జిల్లా పోలీసులు శాంతియుతంగా జరిపేందుకు గాను డిజిపి అంజనీకుమార్, జిల్లా ఎస్పీకి ప్రశంసా పత్రాన్ని అంద జేసినట్లు తెలిపారు. అందరు కృషివల్లే అవార్డు సాధ్యమైందని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్‌కుమార్, డీఎస్పీలు మహేష్, రామనరెడ్డి, లక్ష్మణ్, మధు, రామారావు, శ్రీనివాసులు, ఇన్స్‌పెక్టర్‌లు, సబ్ ఇన్స్‌పెక్టర్‌లు పాల్గొన్నారు.

డిజిపి నుంచి అందుకున్న ప్రశంసాపత్రాన్ని చూపిస్తున్న ఎస్పీ నరసింహ

45ఫోన్లు రికవరీ

- సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- మీడియా సమావేశంలో ఎస్పీ నరసింహ వెల్లడి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే12, ప్రభాతవార్త : జిల్లాలో మొబైల్ ఫోన్లు పోయిన బాధితులు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోగా 45 ఫోన్లు రికవరీ చేసినట్లు మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ తెలిపారు. ఈమేరకు శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అపరిచిత వ్యక్తులతో సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనవద్దని సూచించారు. తక్కువ ధరలకు వస్తున్నాయని బిల్లులు లేకుండా ఫోన్లు కొనుగోలు చేస్తే ఇబ్బందులు పడుతారని సూచిం చారు. మొబైల్ ఫోన్ పోయిన వారు పోర్టల్‌లో ఫిర్యాదు చేసి సదరు ఫిర్యాదును పోలీస్ స్టేషన్‌లో నమోదు చేస్తే రికవరీ చేస్తామని ఎస్పీ స్పష్ట చేశారు. సమావేశంలో డీఎస్పీలు మహేశ్, రమణారెడ్డి, మధు, రామారావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి,మే 12 ప్రభాతవార్త : శుక్రవారం సాయం త్రం జిల్లా కేంద్రానికి సంబంధించిన డంపింగ్ యార్డును స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష పరిశీలించారు. జిల్లా కేంద్రంలో గృహాలలో కమర్షియల్ దుకాణాల ద్వారా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించిన అనంతరం స్ట్రటోస్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా ఫీయుల్ తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. జిల్లా కేంద్రం నుంచి ఎన్ని టన్నుల చెత్తను సేకరిస్తున్నారు వాటిని ఏ విధంగా వేరు చేస్తున్నారు అనే ప్రక్రి యను వివరించారు. రోజు 22 టన్నుల చెత్తను సేకరించి తడిపొడి చెత్తతోపాటు ప్లాస్టిక్ ఐరన్, రిసకల్ బిన్ ప్లాస్టిక్, కొబ్బరి బొండాలను కూడా వేరుచేసి అందులోంచి డెడ్ ప్లాస్టిక్ ద్వారా (పర్యావరణాన్ని హా నికరం చేసే ప్లాస్టిక్) పైరలసిస్ ప్లాంట్‌లో తయారు చేసే ఫివాల్ ఎ ర్నెస్ ఆయిల్‌తో సమానమైన ఫివాల్‌ని ఉత్పత్తి చేయడం జరుగు తుం దన్నారు. ఇది పెద్ద పెద్ద కంపెనీలలో వాడడం జరుగుతోందన్నా రు. ఎక్కడైతే వేడితో కూడిన వస్తువులను తయారు చేస్తారోకో అక్కడ ఈ ఇంధనాన్ని వాడడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఈ ఇంధనం ఖరీ దు లీటర్‌కు రూ.65 అన్నారు. ప్రస్తుతానికి ట్రయల్‌గా తయారు చేసి న ఫివాల్‌ను టెస్టింగ్ చేయడం జరిగిందన్నారు. హైడ్రో కార్బన్ గ్యాస్ ను ఉత్పత్తి చేయడం జరుగుతుందని గ్యాస్‌ను తిరిగి ఇంధనం తీరికై వాడడం జరుగుతుందన్నారు. అక్కడ ఉన్న వాటిని తిరిగి పరిశీలించా రు. ఈసందర్భంగా అదనపుకలెక్టర్ మయాంక్ మిత్తల్, సంస్థ సభ్యులు సుధ, మున్సిపల్ కమిషనర్‌సునిత, మున్సిపల్ ఏఈ మహేష్, మున్సి పల్ ఛైర్‌పర్సన్ గందె అనసూయ, సాయి ప్రతాప్ పాల్గొన్నారు.

ధరణి ఆపరేటర్ల కలెక్టర్‌కు వినతి

నారాయణపేటప్రతినిధి,మే12 ప్రభాతవార్త : తమ వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ శుక్రవా రం జిల్లాలోని ధరణి ఆపరేటర్లు కలెక్టర్ చాంబర్‌లో కలిసి జిల్లా కలెక్ట ర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం అందజేశారు. గత ఆరు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులకు గురవుతున్నామని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వానికి ఈ నివేదికను పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ధరణి కో ఆర్డినేటర్, ఆయా మండలాల ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఐకెపి వివోఎల సంఘం అధ్యక్షుడు బాలీశ్వరయ్య

వీపనగండ్ల,మే 12 ప్రభాతవార్త : వీపనగండ్ల మండలం వివోఎల సమ్మె 26వ రోజు నిరవధికంగా కొనసాగుతుంది. ఐకెపి వివోఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పది లక్షల సాధారణ భీమా ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని గ్రామ సంఘం గ్రేడింగ్‌లతో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వివోఎల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని వివోఎలతో ఆన్‌లైన్ పనులు చేయించకూడదని, వివోఎలపై మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున, విఓలైన్ మీటింగ్ రద్దు చేయాలని అర్హులైన విఓలను సిసిలుగా ప్రమోషన్ కల్పించాలని నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. సమ్మెలో భాగంగా అధ్యక్షులు అధ్యక్షుడు బాలీశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి నాగయ్య, కోశాధికారి రవి, నాగలక్ష్మి, యశోద, పుష్పలత, వివోఎలు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాకు భద్రత కల్పించకపోతే మా పోరాటం ఇంకా ఉధృతంగా మారుతుందని అధ్యక్షుడు బాలీశ్వరయ్య తెలిపారు.

సమ్మె చేస్తున్న వివోఎలు